بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih vth 09.09.2016 (Telugu)**

**చిరంజీవి రిజా సలీమ్ జామిఅ పాస్ కాక ముందే ఉత్తమ శిక్షకుడు, ప్రచారకుడిగా యుండెను. ఖిలాఫత్ పట్ల పౌరుషము కలిగియుండెను. వినయ విధేయతలో ముందడుగు వేయు, తమ బాధ్యతలను నెరవేర్చు వారగుటకు, వినయము, సత్ప్రవర్తన, ధార్మిక పౌరుషము, ఖిలాఫత్‌తో సంబంధము, అనురాగము, ఆతిథ్యము, మనోభావముల గౌరవము వంటి సద్గుణములు అతనిలో యుండెను. ఇటువంటి వ్యక్తులు ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు స్వర్గమునకు తప్పక అర్హులగుదురు. జామిఅ అహ్మదియ్య యు.కె. చురుకైన విద్యార్థి చిరంజీవి రిజా సలీమ్ మరణించిన సందర్భమున అతని సద్గుణముల విశ్వాసపూరిత ప్రస్తావన.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.09.2016 తేదీన బైతుస్సుబూహ్, ఫ్రంక్‌ఫర్ట్ జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

ప్రపంచములో వచ్చిన ప్రతి వ్యక్తి ఏదో ఒక రోజు వెళ్లిపోవును. ఏదియును శాశ్వతము కాదు. కొందరు చిన్నతనములోనే వెళ్లిపోవుదురు. కొందరు పెద్ద వయసులో మరి కొందరు చాలా ఎక్కువ వయసుకు చేరుతారు. కొందరి పరిధి ఎంత ఎక్కువ యుండుననగా వారు మరణించినప్పుడు విచారము వ్యక్తము చేసేవారెక్కువ యుందురు. అందరికి ఇష్టమైన వ్యక్తి యవ్వనములో లేదా అకస్మాత్తుగా మరణించినచో బాధ, విచారము ఎంతో ఎక్కువ అగును. కాని అల్లాహ్ తఆలా మనకు ప్రతి బాధ, కష్టము, విచారము, ఆపదలో అల్లాహ్ తఆలా ఇష్టము మేరకు రాజీ పడుచు 'ఇన్నాలిల్లాహి విన్నా ఇలైహి రాజియూన్' చదవాలని నేర్పించెను. అనగా మేము అల్లాహ్ తఆలా వారిమే అతని వైపే తిరిగి పోవుదుము. మరిణించు వ్యక్తి సమీపులు ఎంతో సహనమును ప్రదర్శించుచు ఈ దుఆ చదివినప్పుడు అల్లాహ్ తఆలా మృతుని స్థాయిని పెంచడమే కాక సంబంధీకులకు సంతృప్తి కలిగే విధముగా కరుణించును. జామిఅ అహ్మదియ్య విద్యార్థి అయిన మన ఒక ప్రియమైన చిరంజీవి ఒక దుర్ఘటనలో 20 సంవత్సరముల వయసులో మరణించెను. 'ఇన్నాలిల్లాహి విన్నా ఇలైహి రాజియూన్'. ఒక చిరంజీవి నాకిట్లు తెలిపెను. సమాచారము అందిన రెండు గంటల లోపే అతని మిత్రుడు పరామర్శించుటకు అతని తల్లిదండ్రుల వద్దకు పోయెను. అతడిట్లు తెలిపెను. అప్పుడు నా భార్య ఆశ్చర్యానికి అంతు లేదు. ఎందుకనగా అతడు నాకు ఎంతో ప్రియమైన కుమారునిగా యుండెను. కాని అతన్ని పిలిచిన వాడు అంత కంటే ఎక్కువ ప్రియమైన వాడని మృతుని తల్లి అభిప్రాయపడెను. ఇది విశ్వాసపూరిత స్థాయి గల సమాధానము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించిన వారిలో ఇది కనిపించును. రోధన, ఏడ్చుట లేనే లేదు. కాని బాధ కలుగును. మానవుడు రోధించును కూడ. తీవ్ర బాధ కూడ కలుగును. యువకుడైన బాలుని పట్ల తల్లి కంటే ఎక్కువ బాధ ఎవరికి కలుగును. లేదా యువకుడైన బాలుని పట్ల తండ్రి కంటే ఎక్కువ బాధ ఎవరికి కలుగును. తండ్రి గురించి నాకిట్లు చెప్పబడెను. దుర్ఘటన గురించి సమాచారము అందగానే బాధాతప్త స్థితిలో యుండిరి. కాని మరణ వార్త అందగానే 'ఇన్నాలిల్లాహి విన్నా ఇలైహి

☼ ☼

రాజియూన్' చదివి మౌనము పాటించిరి.

ఇదే నిజమైన విశ్వాస స్థాయి. యువకుడైన కుమారుని జ్ఞాపకమును ఇంత తొందరగా మరచి పోలేరు. కాని ఒక విశ్వాసుడు తన బాధను అల్లాహ్ తఆలా ఆస్థానములో చేరి తెలుపును. మనశ్శాంతి, మృతుని స్థాయి పెరుగటకు కూడ ప్రార్థన చేయును. నేను జర్మనీ ప్రయాణములో యుంటిని. తిరుగు ప్రయాణం ఆ రోజు మొదలయ్యెను. ప్రయాణము మొదలు కాక ముందే దర్ఘటన జరిగినదని నాకు తెలిసినది. మార్గమధ్యలోనే మరణ వార్త చేరినది. చిరంజీవి ముఖము పదే పదే నా ముందుకు వచ్చుచుండెను. ప్రార్థన చేయు అనుగ్రహము లభించినది. ఎంతో ముద్దుల బాలునిగా యుండెను. జామిఅ యు.కె. పిల్లలు క్రమం తప్పకుండా నాతో భేటి అగుతారు. కనుక వారిలోని ప్రతి ఒక్కరితో వ్యక్తిగత సంబంధము, పరిచయం కూడ గలదు. భేటి సమయమున నా వద్ద కొంత సమయము యున్నచో ప్రశ్నోత్తరాలు కూడ చేయుదురు. నాతో జరిగిన బాలుని చివరి భేటిలో కూడ అతని మదిలో కొన్ని ప్రశ్నలు యుండెను. వాటి సమాధానములో కొంత సమయము పట్టినది. అతనికి వివరంగా నేను చెప్పినాను. అతని తండ్రి చెప్పిన తరువాత నాకు గుర్తుచ్చొనది. నేడు సుమారు 15.16 నిమిషముల భేటిలో నా ప్రశ్నలకు వివరంగా సమాధానము లభించినదని భేటి తరువాత చిరంజీవి ఎంతో సంతోషముతో యుండెను. అతని కనులలో సదా ఖిలాఫత్ పట్ల ఒక ప్రేమ, మెరుపు యుండెడిది. చిరంజీవి జామిఅలో చేరినప్పుడు ఆటలలో ఎక్కువ ఆసక్తి కనబర్చునని నేను భావించినాను. కాని నా అంచనా పొరపాటని అతను నిరూపించెను. ఆటలలో ఆసక్తి యున్నను చదువులో కూడ చురుకుగా తేలెను. వినయ, విధేయతలలో కూడ ఎంతో ముందుండెను. ఖిలాఫత్, ధర్మ రక్షణ కొరకు నగ్న ఖడ్గము కావలెనని ఒక స్ఫూర్తి యుండెను. అతని మిత్రులు వ్రాసిన కొన్ని పరిస్థితులను బట్టి అతడు దీనిని చేసి చూపించినాడు. అతని మిత్రులు, జామిఅలోని సహవిద్యార్థులు, సోదరులు, సోదరీమణులు చాలా మంది అతని విశిష్టతలను వ్రాసినారు. కాని ఒక విషయము అందరు వ్రాసినారు. అనగా వినయము, సద్భావన, ధర్మము పట్ల పౌరుషము, ఖిలాఫత్‌తో సంబంధము, ప్రేమ, ఆతిథుల భావములను గౌరవించుట అతని ప్రత్యేక లక్షణములుగా యుండెను. ప్రతి ఒక్కరు ప్రశంసించిన ఇటువంటి వ్యక్తులు అంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు స్వర్గమునకు తప్పక అర్హులగుదురు. ఈ బాలుడు ధర్మ సేవకు ఒక ప్రత్యేక స్ఫూర్తి కలిగియుండెను. ధర్మ సేవ కొరకు ఆరోగ్యవంతమైన శరీరము అవసరమనే ఉద్ధేశముతోనే బహుశా ఆటలు, హైకింగ్ మొ॥ వాటిలో పాల్గొనేది. అతని వివరములు వ్రాసిన వారు ఈ ప్రియమైన బాలుని విశష్టతలను వ్యక్తపరచిరి.

చిరంజీవి రిజా సలీమ్ మన ప్రవేట్ కార్యాలయములోని సేవకులు సలీమ్ జఫర్ గారి కుమారులు. 10 సెప్టెంబర్ 2010 తేదీన ఇటలీలో హైకింగ్ మధ్యలో ఒక దుర్ఘటన వలన మృతి చెందెను. 'ఇన్నాలిల్లాహి విన్నా ఇలైహి రాజియూన్'. 27 సెప్టెంబర్ 1993 తేదీన గిల్ఫర్డ్ యు.కె.లో జన్మించెను. వఖ్ఫె నౌ ఉద్యమములో యుండెను. ఖాదియాన్ సమీపములో గల ఒక గ్రామమునకు చెందిన వీరి తాత (తండ్రి తరపున) గౌ॥ అలాహ్‌దీన్ గారు హ్రజత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు హస్తమున బైఅత్ చేసినందున వీరి వంశములో అహ్మదియ్యత్ వచ్చెను. చిరంజీవి 2012లో జామిఅ అహ్మదియ్య యు.కె.లో ప్రవేశము తీసుకొనెను. అతను తమ వంశములో మొదటి మురబ్బి తయారగుచుండెను. దర్జ సాలిసా పాసై రాబిఅలో చేరవలసియుండెను. కీ॥.శే॥ వసియ్యత్ చేసెను. వసియ్యత్ పత్రమును వారు నింపగా చర్యలు చేపట్టబడుచుండెను. వారి వసియ్యత్‌ను ఆమోదించుచున్నాని నేను కార్పర్దాజ్‌కు వ్రాసినాను. వీరికి తల్లిదండ్రులతో పాటు ఇద్దరు సోదరులు, ఇద్దరు కుమారులుండిరి.

✿ ✿

సలీమ్ జఫర్ గారిట్లు వ్రాసిరి. నా ప్రియమైన కుమారుడు అనేక విశిష్టతలు కలిగియుండెను. సదా సత్యమే పలికేవాడు. పొరపాటు జరిగినచో దాచుకునేది కాదు. కోప్పడినను లెక్క చేసేది కాదు. తన తప్పును అంగీకరించుట, సత్యముపై నిలుచుట అతని అలవాటులో యుండెను. పిల్లలను ఎంతో ప్రేమించేవాడు. తన సోదరి పిల్లలను చాలా ప్రేమించేవాడు. ఆమె తన పిల్లలను కోపగించుకున్నచో ఇతడు ఏడ్చేది. పిల్లలను కొట్టినంత మాత్రమున పిల్లలు సంస్కరించబడరని అనేవాడు. ఇతరులకు వస్తువులిచ్చి ఆనందపడేవాడు. హాస్టల్‌కు పోవుచున్నావని ఏదేని వస్తువు తినుటకు ఇచ్చినచో నా గదిలోని తోటి స్నేహితులకు సరిపోవునట్లు అది ఎక్కువ యున్నచో తీసుకునేవాడు, లేనిచో నేను రహస్యముగా తినలేనని వదిలి వెళ్లి పోయేవాడు. ఇవి నా మిత్రుల దుస్తులు. వీటిని ఉతికి, ఇస్త్రి చేయగలరని తన మిత్రుల దుస్తులు కూడ తీసుకొని వచ్చేవాడు. సోదరులు, సోదరీమణులతో కూడ ఎంతో ఆప్యాయత సంబంధము కలిగియుండెను. పూర్తి బాధ్యతతో ప్రతి పని చేసేది, సేవ చేసేది. తన స్వంతమునకు ఖర్చు తక్కువ చేసేది, వృధా ఖర్చు చేయకపోయేది. కాని ఇతరుల కొరకు విరివిగా ఖర్చు చేసేది. నేను చెప్పినట్లు అతని వసియ్యత్ కూడ ఆమోదించబడినది.

నమాజ్ తరువాత నేను అతని జనాజ నమాజ్ చదివింతును. జనాజ చేరినది. నేను బయటికి వెళ్లి నమాజ్ చదివింతును. మీరు ఇక్కడే వరుసలను సరి చేసుకోండి.

-----

---

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................